మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ రావు వెస్ట్ మారేడ్‌పల్లిలోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

– మారేడ్‌పల్లి, జూన్ 22

ఫార్మా స్టైడ్ వాకథాన్ ప్రారంభం

ఖైరతాబాద్, జూన్ 22: 'ది ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, హెటరో గ్రూప్, సుల్తాన్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ క్లినికల్ రీసెర్చ్' సంయుక్తాధ్వర్యంలో శనివారం కళాశాల క్యాంపస్‌లో ఫార్మా స్టైడ్ పేరుతో వాకథాన్‌ను నిర్వహించారు. ఈ వాకథాన్‌ను హెటరో గ్రూప్ చైర్మన్ డాక్టర్ బి.పార్థసారథి రెడ్డి, ది ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షులు టీవీ నారాయణ, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏ.రామకృష్ణన్, ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరుతో కలిసి ప్రారంభించారు. డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, అప్పుడే సంపూర్ణమైన జీవితాన్ని అనుభవిస్తారన్నారు. టీవీ నారాయణ మాట్లాడుతూ, జూలై 5, 7వ తేదీల్లో హైటెక్స్‌లో జాతీయ స్థాయిలో ఫార్మా కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామన్నారు.

వాకథాన్‌ను ప్రారంభిస్తున్న పార్థసారథి రెడ్డి, నారాయణ తదితరులు

ఎనిమిదేండ్ల పాప మోకాలికి శస్త్ర చికిత్స

పాఠశాలలో కుంగ్ ఫూ ఆడుతున్న సమయంలో మోకాలికి గాయం

కాలిలోని ఏసీఎల్ పూర్తిగా దెబ్బ తినడంతో కిమ్స్ వైద్యుల చికిత్స

కిమ్స్ వైద్యుల చికిత్సతో ప్రస్తుతం, ఆడుతూ, గెంతుతున్న విద్యార్థి

మాదాపూర్, జూన్ 22: ఎనిదేండ్ల ఆటలాడుకునే పాప మోకాలుకు తీవ్ర గాయం కావడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయి చాలా దవాఖానలు తిప్పారు. ఎక్కడా సరైన చికిత్స లభ్యం కాకపోవడంతో తుదకు కొండాపూర్ కిమ్స్‌కు చేరుకొని కాలికి శస్త్ర చికిత్స చేశారు. దీంతో పాప ఎప్పటి మాదిరిగానే ఆడుకోవడంతో పాటు మెట్లు ఎక్కడం, దిగడం లాంటివి చేస్తున్నదని తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకొని కిమ్స్ వైద్యుల సేవలను కొనియాడారు. ఎనిమిదేండ్ల పాప పాఠశాలలో కుంగ్ ఫూ నేర్చుకుంటున్న సమయంలో మోకాలికి దెబ్బ తగిలింది. దీంతో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన ఆ పాప తల్లిదండ్రులు నగరంలోని పలు దవాఖానాలో చికిత్స నిమిత్తం చూపించారు. దీంతో కొంత మంది వైద్యులు ఆపరేషన్ చేయాలని, మరికొందరు అవసరం లేదని చెప్పారు. ఎందుకైనా మంచిదని పాప తల్లిదండ్రులు నలుగురైదుగురు వైద్యుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏమిచేయాలో పాలుపోక కొండాపూర్‌లోని కిమ్స్ దవాఖానాకు తీసుకువచ్చారు. పాప సమస్యను తెలుసుకునేందుకు ఇతర దవాఖాన వైద్యులు ఎంఆర్ఐ తీయించడంతో యాంటీరియర్ క్రూషియేట్ లిగమెంట్ (ఏసీఎల్) లో చీలిక ఏర్పడినట్లు గుర్తించారు. దీంతో వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. అన్ని రకాల పరీక్షలు చేసిన తరువాత మోకాలిలోని ఏసీఎల్ పూర్తిగా దెబ్బ తిన్నదని గుర్తించారు. ఆమెకు ఆర్త్రోస్కోపీ అనే శస్త్ర చికిత్స చేశారు. అనంతరం, కిమ్స్ దవాఖాన ఫిజియోథెరఫిస్టుల బృందం ఆమెకు పూర్తి స్థాయిలో ఫిజియోథెరఫి సేవలందించారు. ఇందుకు సంబంధించి కిమ్స్ ఆర్థోస్కోపీ కన్సల్టెంట్, స్పోర్ట్స్ మెడిసిన్ సర్జన్, డాక్టర్ ప్రతాప్ పర్వతనేని వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం, పాప పూర్తి ఆత్మవిశ్వాసంతో మళ్ళీ స్కూలుకు వెళ్తూ, మెట్లు ఎక్కడమే కాకుండా ఇంతకు ముందులా ఆటలాడుతుందన్నారు. ఏసీఎల్ టేర్ అవడం సర్వసాధారణ విషయమని, రోడ్డు ప్రమాదాల్లో, ఆటలు ఆడేటప్పుడు కాని ఇటువంటి సమస్య వస్తుందన్నారు.

డా.ప్రతాప్ పర్వతనేని

ఉత్తమ జర్నలిస్టులకు రామోజీ స్మారక అవార్డు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అప్పలనాయుడు

ఖైరతాబాద్, జూన్ 22: అక్షర యోధులు, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఆయన పేరిట స్మారక అవార్డును ఏర్పాటు చేస్తున్నట్లు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రామోజీరావు ఈనాడు ప్రతికను స్థాపించి జర్నలిజానికి విలువ తీసుకువచ్చారన్నారు. జర్నలిజం ద్వారా ప్రజలకు సేవలందించడంలో రామోజీరావు ఆదర్శంగా నిలుస్తారన్నారు. రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి తెలుగు చిత్రరంగానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చారన్నారు. తాను ఈనాడు రిపోర్టర్‌గా పనిచేసి ఎంపీగా ఎదిగి సమాజానికి సేవలందిస్తున్నానంటే ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. ప్రతి ఏడాది 20 మంది ఉత్తమ జర్నలిస్టులకు తన కుమార్తె నిర్వహిస్తున్న నిఖిల కలిశెట్టి వైద్య విద్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రామోజీ రావు స్మారక అవార్డును అందజేస్తామన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ పత్రికలు, చానెళ్లలో పనిచేస్తున్న హిందీ, ఇంగ్లిషుతో పాటు ప్రాంతీయ భాషలకు సంబంధించిన ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ఇస్తామన్నారు. త్వరలోనే సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఓ రాష్ట్రంలో ఈ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఉత్తమ జర్నలిస్టులకు రూ.20 వేల నగదు, రామోజీరావు చరిత్ర పుస్తకం, మెమెంటోను అందజేస్తామని తెలిపారు. త్వరలో విశాఖపట్నం, అమరావతిలో రామోజీ రావు విగ్రహాలను ఏర్పాటు చేయనున్నామని, హైదరాబాద్‌లో విగ్రహం ఏర్పాటు చేసేందుకు సీఎంకు లేఖరాశామన్నారు. సమావేశంలో ఎస్.తేజేశ్వర్ రావు, సురేష్ చౌదరి, నాగమల్లేశ్వర్ రావు పాల్గొన్నారు.

EDUCATION SPECIAL

EDUCATION IS The Most Powerful Weapon Which you Can Use to Change The World.

రాయదుర్గం హైస్కూల్‌లో రోబోటిక్ శిక్షణ

శేరి లింగంపల్లి, జూన్ 22: రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్ శిక్షణ తరగతులు నిర్వహించారు. సోహం సంస్థ 'రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్' అనే కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోహం సంస్థ నిర్వాహకులు ఈ సందర్భంగా దాదాపు రూ.70 వేల రోబోటిక్ పరికరాలు, సామగ్రిని విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాజ్ బాబుకు అందజేశారు. ఉపాధ్యాయులు అంబర్‌సింగ్, పీఈటీ గంగ్యానాయక్, అంజనేయులు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీకి డిమాండ్..

డిగ్రీ కోర్సులకు కొత్త కళ

ఒకే పోర్టల్‌తో రాష్ట్రంలో ఎక్కడైనా అడ్మిషన్

కొనసాగుతున్న దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ

డిగ్రీలో కోర్సుల్లో చేరాలంటే గతంలో ఒక విద్యార్థి మూడు, నాలుగు కాలేజీలకు తిరిగి దరఖాస్తు చేసుకోవడం. కాలేజీలకెళ్లడం, దరఖాస్తులు కొనుగోలు చేయడం, జిరాక్స్ కాపీలను జతపర్చడం జరిగేది. మొదటి లిస్ట్, రెండు, మూడు లిస్ట్‌ల తర్వాత స్పాట్ సెలెక్షన్స్. ఇలా ప్రతిసారి కాలేజీకి వెళ్లాల్సి వచ్చేది. ఇలాంటి తిప్పలకు చెక్‌పెడుతూ వన్ స్టాప్ సొల్యూషన్స్ చూపిస్తోంది డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్లాట్ ఫాం. రాష్ట్రంలోని అన్ని వర్సిటీలు, అన్ని డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ ప్రవేశాల కోసం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థ ఇది. ఒకే ఒక్క బటన్‌తో ఇంట్లో నుంచే దరఖాస్తు చేసుకోవడం, సీట్లు పొందడం వంటి ప్రత్యేకతలు గలది. అన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి రాష్ట్రంలోని ఎక్కడి విద్యార్థి అయినా ఎక్కడైనా చదువుకునే అద్భుత అవకాశాన్ని దోస్త్ కల్పించింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి 2016వ సంవత్సరంలో దోస్త్ సేవలను ప్రారంభించింది. ఎనిమిదేండ్ల క్రితం విప్లవాత్మక మార్పుగా ప్రవేశపెట్టిన దోస్త్ 2024 అడ్మిషన్ల నోటిఫికేషన్ ఇటీవలే విడుదలయ్యింది. ప్రస్తుతం మూడో విడత ప్రవేశాలు ప్రక్రియ కొనసాగుతున్నది.

ఎనిమిది వర్సిటీల్లో చేరవచ్చు..

దోస్త్ పరిధిలో గతంలో ఏడు వర్సిటీలుండగా, ఇటీవలీ కాలంలో కొత్తగా ఏర్పడ్డ మహిళా వర్సిటీలోని సీట్లను సైతం దోస్త్ ద్వారానే భర్తీ చేస్తున్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూ, సాంకేతిక విద్యా మండలి, తెలంగాణ మహిళా వర్సిటీల్లోని మూడేండ్ల డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల కౌన్సెలింగ్ ముగిసింది. ప్రస్తుతం, మూడో విడత కౌన్సెలింగ్ నడుస్తోంది. జూలై 2 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశముండగా, జూలై 3 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశానిచ్చారు. 6న మూడో విడత సీట్లను కేటాయిస్తారు. జూలై 15 నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది మొదటి, రెండు విడతల్లోను కామర్స్ కోర్సులోనే అత్యధికులు ప్రవేశాలు పొందారు.

2020-21 నుంచి బకెట్

దోస్త్‌లో భాగంగా 2020-21వ సంవత్సరం నుంచి బకెట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. దీంతో కోర్సుల స్వరూపమే మారిపోయింది. ఇది వరకు బీఎస్సీ బాటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ వంటి సబ్జెక్టులు చదివిన వారు, కొత్తగా సైకాలజీ చదివే అవకాశముంది. అంతే కాకుండా గణితం, స్టాటిస్టిక్స్ విద్యార్థులు ఎకనామిక్స్‌ను చదవొచ్చు. ఇలా వినూత్న కాంబినేషన్లు బకెట్ సిస్టం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంలో ఒక్క బేగంపేట మహిళా కాలేజీలో 56 రకాల కాంబినేషన్లు అందుబాటులోకి వచ్చాయి. సిటీ కాలేజీలోను 50కి పైగా సబ్జెక్టు కాంబినేషన్లు అందుబాటులో ఉన్నాయి.



సెల్ఫీతో దరఖాస్తు...

సులభంగా దరఖాస్తు చేయడం, విద్యార్థులు ఎక్కడికెళ్లకుండా ఇంట్లో నుంచే మొబైల్ ద్వారా దరఖాస్తు చేసేందుకు దోస్త్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. కేవలం సెల్ఫీ తీసి, ఫొటోను అప్‌లోడ్ చేస్తే, విద్యార్థి వివరాలు ప్రత్యక్షమయ్యేలా సాంకేతిక ఏర్పాట్లు చేశారు. ఇంటర్ బోర్డు ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. టీ యాప్ ఫొలియో రియల్ టైం ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా విద్యార్థి వివరాలు ప్రత్యక్షమవుతాయి. ఇదే కాకుండా ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్, తల్లిదండ్రుల మొబైల్ నంబర్, మీ సేవా కేంద్రాల ద్వారా సైతం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

నాలుగు కొత్త కోర్సులు..

కాలానుగుణంగా డిగ్రీలో కొత్త కోర్సులను సైతం అందుబాటులోకి తెస్తున్నారు. ఈ ఏడాది నాలుగు కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఏడాది నాలుగు కొత్త కోర్సులను డిగ్రీలో ప్రవేశపెట్టారు. 14 కాలేజీల్లో బీకాం ఫైనాన్స్, మరికొన్ని కాలేజీల్లో బీఏ (స్పెషల్) హెచ్‌ఈపీ, బీఎస్సీ బయో మెడికల్ సైన్స్, బీఏ పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్ కోర్సులను ప్రవేశపెట్టగా, ఇక 20 అటానమస్ కాలేజీల్లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ అండ్ ఇన్స్యూరెన్స్ సర్వీసెస్ (బీఎఫ్ఎస్ఏ)ను ఎలక్టివ్‌గా ప్రవేశపెట్టారు. నిరుడు నాలుగేండ్ల బీఎస్సీ కంప్యూటర్‌సైన్స్ కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చారు. జపనీస్, జర్మనీ భాషలను సైతం రెండో భాషగా ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఏటా కామర్స్ కోర్సులు విపరీతమైన డిమాండ్ ఉంటుండగా, లైఫ్ సైనెన్స్ కోర్సులకు సైతం భారీగానే డిమాండ్ ఉంటున్నది.

దోస్త్ బాటలో ఐదు రాష్ట్రాలు..

రాష్ట్రంలో అమలు చేస్తున్న దోస్త్ ప్రయోగం యావత్తు దేశాన్ని ఆకర్షిస్తున్నది. పలు రాష్ట్రాలను ఆకట్టుకుంటున్నది. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ తరహా ఆన్‌లైన్ ప్రవేశాలను అమలుచేస్తుండగా, మరికొన్ని రాష్ట్రాలు సైతం ముందుకొస్తున్నాయి. ఇలా ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు దోస్త్ తరహాలోనే అడ్మిషన్లు చేపడుతున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు తెలంగాణలోని దోస్త్‌ను అధ్యయనం చేసి ఇదే తరహా ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

కోర్సుల వారీగా సీట్లు

కోర్సు	సీట్లు
బీ కాం	85,516
బీఏ	29,846
బీబీఏ	15,311
బీసీఏ	4,722
బీబీఎం	1,010
బీ ఎస్సీ లైఫ్ సైన్సెస్	43,300
బీ ఎస్సీ ఫిజికల్ సైన్స్	26,011

దోస్త్ ప్రత్యేకతలు..

- కాలేజీలు ఎక్కడున్నాయో ముందుగానే విద్యార్థులు తెలుసుకునేందుకు వీలుగా కాలేజీల జీపీఎస్ మ్యాపింగ్‌ను దోస్త్ వెబ్‌సైట్‌తో అనుసంధానించారు. దీని ద్వారా దూరంగా ఉన్న కాలేజీలను ముందుగానే తెలుసుకోవచ్చు. న్యాక్ గుర్తింపు గల కాలేజీల వివరాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.
- దోస్త్ సంబంధిత వివరాల కోసం దోస్త్ యూట్యూబ్ ఛానల్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో దోస్త్ ఖాతాను సంప్రదించవచ్చు. ఇటీవలే దోస్త్ యాప్‌ను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు.
- డిగ్రీ ప్రవేశాల్లో ఈడబ్ల్యూఎస్ కోటాను అమలుచేస్తున్నారు. ఈ కోటాలో డిగ్రీ కోర్సుల్లోని సీట్లను 10 శాతం సూపర్ న్యూమరీ కోటా పెంచారు.
- సీబీఎస్ఈ, సాంకేతిక విద్యా మండలి, ఓపెన్ స్కూల్ నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ సంవత్సరం సర్టిఫికెట్ల పరిశీలనను ఆన్‌లైన్ లో చేయించుకోవచ్చు. గతంలో మాన్యువల్‌గా పరిశీలన చేపట్టగా ఆన్‌లైన్‌లోకి మార్చారు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. కేవలం ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పిస్తే సరిపోతుంది.

Helen Keller's Institute of Research and Rehabilitation for the Disabled Children
(Affiliated to O.U & Approved by R.C.I., New Delhi)
Bank Colony, R.K. Puram, Secunderabad-56.
Ph:040-27111050/070, e-mail: hkirrdc@yahoo.co.in
VACANCY POSITION

Sl. No.	Name of the Post	No. of Vacancy
1.	Professor in Audiology	1
2.	Professor in SLP	1
3.	Associate Professor in SLP	1
4.	Asst. Professor in SLP	2
5.	Asst. Professor in Commerce	2
6.	Asst. Professor in Spl. Ed. (ID - 1, ASD-1, LD-1)	3

Qualification as per the O.U. & RCI norms. Salary will be fixed on the basis of experience. Interested candidates may apply by post / e-mail within 15 days to the Chairman.
Website: helenkellersinstitute.in

INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE
6-1-91, Adj.to Telephone Bhavan, Khairtabad, Hyd-500 004. Ph: 23237902, 23231542
(Sponsored by Vasavi Foundation) Affiliated to Osmania University
(RE-ACCREDITED BY NAAC WITH A+ GRADE) | An ISO 9001:2015 Certified College
Admissions are open for B.Com. (Hons.), B.Com. (Comp. Applications), B.Com. (Business Analytics), B.B.A. & B.Sc. (Data Science)
FIRST YEAR ADMISSIONS-2024-25
Application forms and prospectus for admission into First Year of B.Com. (Hons.), B.Com.(Computer Applications), B.Com. (Business Analytics), B.B.A. & B.Sc.(Data Science) can be had from the office on all working days between 9.00 a.m. and 5.00 p.m.
PRINCIPAL

JAHNAVI Group of Institutions
COURSES OFFERED
NARAYANAGUDA (Co-Ed.) DOST Code : 11106 Ph : 9394555699
SECUNDERABAD (Co-Ed.) DOST Code : 11107 Ph : 9440679538
WOMENS- Narayanaguda DOST Code : 11108 Ph : 9502646005
BODUPPAL (Co-Ed.) DOST Code : 11178 Ph : 9490317027
INTER : MEC& CEC with CA, CMA, CS, CLAT TS-LAWSET MPC & BIPC with EAPCET, JEE (MAINS), NEET
BBA BA B.Com B.Sc M.Sc M.Com
ALL STREAMS
e-mail : jahnavicolleges_9@yahoo.co.in; www.jahnavicolleges.com

PRATHIBHA DEGREE & P.G COLLEGES
Co-ed Code: 11161 (Affiliated to O.U) Women's Code: 12112
Opp: BJP Office, Kukatpally, Hyderabad, Medchal Dist.
ADMISSIONS ARE IN PROGRESS
B.A HEP B.C.A (Bachelor of Computer Appl.) B.B.A (Bachelor of Business Admn) (Business Analytics)
B.Sc. M.S.Cs M.P.Cs M.E.Cs Mb.C.Bt Data Science B.Com Computer Application, Finance
KUKATPALLY
Hostel Available 9618254567 M.Com

VIVEKANANDA DEGREE & PG COLLEGE
(Affiliated to Osmania University) UG DOST College Code : 11250 PG College Code : 1250 Co-Education
Opp: BJP Office, Kukatpally Bus Stop, KUKATPALLY, Hyd-72.
Ph: 9394068321, 040-40116098, 7842302977.
Website: www.vivekanandadegreecollege.com, vdckukatpally@gmail.com
UG COURSES
B.Sc MCCs, MPCs, MSCs, N.S. Data Science, Mb.C.Bt., Bc.C.Bt. B.Com General, Business Analytics Comp. Appl BA History Economics Political Science
BBA Bachelor of Business Administration BCA Bachelor of Computer applications M.Sc (Computer Science) M.Com
NEW COURSES B.Com Finance B.Sc Honours in Computer Science (4 Years)

IDEAL DEGREE COLLEGE FOR WOMEN
Affiliated to Osmania University
An ISO 9001-2015 Certified Institution.
Behind Ideal Junior College Dilsukhnagar, Hyderabad-60.
Ph: 24150022, 24150222, 7671077624
2024-2025 COURSES OFFERED DOST code : 11104
BBA, BBA - BUSINESS ANALYTICS
BCA - BACHELOR OF COMPUTER APPLICATIONS
B.Com 1) COMPUTER APPLICATIONS 2) REGULAR
B.Sc. (PHYSICAL SCIENCE) 1. MATHS, STATS, DATA SCIENCE 2. MATHS, STATS, COMPUTER SCIENCE 3. MATHS, PHYSICS, COMPUTER SCIENCE
B.Sc. (LIFE SCIENCE) 1. MICRO BIO, BIO TECH, CHEMISTRY 2. MICRO BIO, APPLIED NUTRITION, CHEMISTRY 3. MICRO BIO, CLINICAL NUTRITION & DIET, CHEMISTRY
PG - M.Sc. COMPUTER SCIENCE M.Sc. MICROBIOLOGY

Established by the renowned and eminent Management of Vivekananda Degree College, Kukatpally, Hyd-72
SANGHAMITRA DEGREE & PG COLLEGE
DOST College Code: 12111 PG College Code: 2111 (Affiliated to Osmania University) Co-Education
H.No.5-1-45, Behind BJP Office, Kukatpally, Hyderabad-500072, Ph: 040-458544098, 9553955724
COURSES OFFERED
B.Sc Data Science; Maths, Statistics & Data Science; Maths, Physics & Comp. Science; Maths, Statistics & Comp. Science
B.Com Business Analytics; Comp. Applications; Finance
BBA Bachelor of Business Administration
BCA Bachelor of Computer Applications
M.Sc Statistics; Computer Science
New Courses B.Sc (AIML) Artificial Intelgence & Machine Learning
B.Sc Honours in Computer(4Years) Science

SIDDHARTHA JUNIOR & DEGREE COLLEGE FOR WOMEN
College Code: 58339 & 1187 (Affiliated to BIE & Osmania University)
Dilsukhnagar, Hyd-60, Ph: 24064179, 7893969789
Courses Offered - DEGREE: B.Com, B.Sc, B.C.A & B.A
INTER: MPC, BiPC, MEC & CEC
SIDDHARTHA WOMEN'S DEGREE COLLEGE
College Code: 1136 (Affiliated to Osmania University)
Meerpet, Balapur (M), Ranga Reddy (D), Ph No: 24161721, 8885093969
Courses Offered - Degree: B.Com, B.Sc, BBA & BA
SIDDHARTHA JUNIOR, DEGREE & P.G COLLEGE (Co-Ed)
College Code: 58339, 1188 & P.G College Code: 1187 (Affiliated to BIE & Osmania University)
Dilsukhnagar, Hyderabad - 500060, Ph No: 24064179, 6302499989
Courses Offered - Degree: B.Com, B.Sc, BBA, BCA & B.A
P.G: M.Sc (Org. Chem., Analy Chem., Nutrition & Dietetics, Maths, Stats & Micro)
INTER: BiPC, MPC, MEC & CEC
Siddhartha Institute of Engineering & Technology
College Code - SIET (Accredited by NBA, Approved by AICTE, New Delhi, Affiliated to JNTU, Hyd)
Vinobha Nagar, Ibrahimpatnam, Ranga Reddy (D) Ph. No. 7893744445, 08414-222299
Courses Offered : Computer Science & Engg. (CSE), Electronics & Communication Engg. (ECE), Electrical & Electronics Engg. (EEE), Mechanical Engg. Master of Business Administration (MBA) O.U. & JNTUH
SIDDHARTHA DEGREE COLLEGE (Co-Edu.)
College Code: 1279 (Affiliated to Osmania University)
Sri Navya Arcade, Nagarjuna Nagar Colony, Bata Lane, Adjt. to Vasan Eye Care, Ameerpet, Hyd. Ph: 9849500392
Courses Offered - Degree: B.Com (General, Computer Applications), B.Sc, B.B.A
SIDDHARTHA DEGREE & P G COLLEGE (Co-Edu.)
College Code: 1164 (Affiliated to Osmania University)
Kukatpally, Hyderabad - 500072, Ph No 9492748205
Courses Offered - Degree: B.Com, B.Sc, B.B.A & BCA
P G M.Sc (Org. Chem & Micro)
SIDDHARTHA WOMEN'S DEGREE COLLEGE
College Code: 1282 (Affiliated to Osmania University)
Kukatpally, Hyderabad - 500072, Ph No 9848517836
Courses Offered - Degree: B.Com, B.Sc, B.B.A & BCA

Sri Venkateshwara Degree College of Commerce
Affiliated to Osmania University, Under New Management
B.Krishna Principal
2024-2025 Courses Offered
B.Com Computer Applications & General
Dost Code: 11903
Karmanghat 'X' Road, Sagar Highway, Hyd.
Contact: 6303484852, 9059427146
Mail: svdckrgt@gmail.com

SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/ 42620754
B.Com. E/M DEGREE: (Regular- 12,000/- , Computers/ Applications -15,000/-
B.Sc. (M.S.Cs.) - 15,000/-
Inter MPC, BiPC, MEC, CEC
ADMISSIONS ARE OPEN
The End of Education is Character - Baba

ST. JOSEPH'S DEGREE & PG COLLEGE
Autonomous, Affiliated to Osmania University, Re-Accredited by NAAC (3rd Cycle) with B++ Grade 2024-25 ADMISSIONS NOW OPEN Register Online : http://sjchyd.in
PROGRAMMES OFFERED ICET Code: JOSE
COMMERCE: B.Com (General); B.Com (Computers); B.Com (Honors); B.Com (Professional); B.Com (IT); B.Com (IF&A) in collaboration With ACCA & ISDC
SCIENCE: B.Sc (Data Science) NEW; B.Sc (Mathematics, Physics) Computer Science); B.SC (Mathematics, Statistics) Computer Science; B.Sc (Mathematics, Electronics, Computer Scienc)
MANAGEMENT: BBA; BBA (IT); BBA (Business Analytics) in collaboration with wiley; BBA (Financial Markets) in collaboration with NSE Academy; BBA (Entrepreneurship)
ARTS: B.A. (Digital Media & Mass communication); B.A (Mass Communication & Journalism); B.A (Journalism, Psychology, English Literature); M.A. (Journalism and Communication)
POST GRADUATE: MBA (Finance, Marketing, HR, Operations and Entrepreneurship)
For more details: Ph: 96765 78555, 90300 70475, 93482 886666, 040-23234860, 23231769
Main Campus: 5-9-1106, King Koti Road, Gunfoundary, Hyderabad-500029
www.josephscollege.ac.in/www.josephspgcollege.ac.in

G. PULLA REDDY DEGREE & PG COLLEGE
(Affiliated to Osmania University) Estd 1994
AN ISO 9001:2015 Certified Institution
MEHDIPATNAM, HYDERABAD-500028.
Degree Admissions through DOST (College Code 11089) www.dost.cgg.gov.in
UG COURSES
B.Com B.Com (General); B.Com (Computer Applications)
B.B.A B.B.A (Bachelor of Business Administration)
B.Sc B.Sc (Mathematics, Statistics, Computer Science); B.Sc (Mathematics, Physics, Computer Science); B.Sc (Mathematics, Electronics, Computer Science)
PG COURSES
M.Sc M.Sc (Mathematics); M.Sc (Physics)
SRI P. SUBBA REDDY SECRETARY; Dr. K. MURALI KRISHNA PRINCIPAL
College Website: www.gpredpgc.com
CALL 040-23513154, 93905 99257, 75691 61875

By Love Serve One Another
STANLEY
(Affiliated to Osmania University)
Established and Administered by Hyderabad Regional Conference-MCI
JUNIOR, DEGREE & P.G. COLLEGE FOR WOMEN
Chapel Road, Hyderabad- 500001. T.S.
COURSES OFFERED
U.G.: B.Com (Computer Apln), B.Com (Finance); B.Com (Honors), B.B.A; B.Sc. (Maths, Data Science, Stats); B.Sc. (Maths, Artificial Intelligence & ML, Stats); B.Sc. (Maths, Stats, Comp. Sc.)
P.G.: M.Com., M.A. (Eng. Lit.); M.Sc.(Mathematics)
M.Com OU Rank 1 2022-23
Highlights: Located in Heart of the City; 30 Gold Medals & many OU Ranks so far
JUNIOR COLLEGE: CEC, MEC, HEC, Bi.Pc, M.Pc-SBIET-TS. With NEET, EAMCET & JEE COACHING
Sd/- Principal & Correspondent
DIRECT OFFLINE ADMISSIONS ARE IN PROGRESS AT THE COLLEGE
Call: 9866381228, 9885311910, 9959596014, 7799260120